

సాక్షి బాపట్ల

బుధవారం । 12 । మార్చి । 2025



ఎకో పార్కులోకి ప్రవేశం ఉచితం
మంగళగిరి: ఎయిమ్స్ పక్కన ఉన్న టెంపుల్ హిల్ ఎకో పార్కులోకి ఉచిత ప్రవేశం కల్పించనున్నట్టు జిల్లా అటవీ శాఖ అధికారి ఎం.హిమ శైలజ మంగళవారం తెలిపారు.



సాగర్ నీటిమట్టం
విజయపురిసౌత్: నాగార్జున సాగర్ జలాశయ నీటిమట్టం మంగళవారం 522.10 అడుగుల వద్ద ఉంది. కుడి కాలువకు 8,023 క్యూసెక్కులు విడుదలవుతోంది.



దుర్గమ్మ సేవలో కేంద్ర బృందం
ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న దుర్గమ్మను కేంద్ర అధికారుల బృందం మంగళవారం దర్శించుకుంది.

రంజాన్ వేళలు

	ఇఫ్తార్ (బుధ)	సహర్ (గురు)
బాపట్ల	6.22	5.01
నరసరావుపేట	6.24	5.03
గుంటూరు	6.22	5.01

మాటిచ్చారు...మరిచారు

కూటమి పాలకుల తీరుకు నిరసనగా నేడు యువత పోరు

అబద్ధాల విష వలయం చుట్టుముడితే.. ఆకాశానికి నిచ్చెన వేసి ఆశల పల్లకీలో ఊరేగిస్తే.. అరచేతిలో వైకుంతం చూపి మంత్రదండంలా ఆడిస్తే నిజమని నమ్మిన సామాన్యుడు.. కాల'కూటమి' చక్రబంధనంలో చిక్కుకున్నాడు.. అది మాయాచట్రమని తెలుసుకునేలోపు నివురుగప్పిన మోసం నిలువునా ముంచేసింది. బంగారు భవితను అంధకారం చేసింది. ఇంటికో ఉద్యోగం.. నిరుద్యోగ భృతి అంటూ యువగళంలో పోసిన గరళం అంపశయ్యపైకి చేర్చింది. తల్లికి వందనం పేరిట 'అమ్మ ఒడి'లో రేపిన మంట కార్చిచ్చులా చుట్టుముట్టింది. విద్యా దీవెనలు.. శాపాల శరాఘాతాలై నిలువెల్లా తాకాయి. ఫలితంగా దగా పడ్డ తెలుగుబిడ్డ ఆగ్రహజ్వాలతో గళమెత్తి గర్జిస్తున్నాడు. కూటమి సర్కారుపై కన్నెర్రజేసి ఖబడ్దార్ అంటూ హెచ్చరిస్తున్నాడు. ప్రతిపక్ష వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో దళమై కదంతొక్కేందుకు సిద్ధపడ్డాడు.



- ఎన్నికల సమయంలో 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామన్న చంద్రబాబు
- పది నెలలైనా ఒక్క ప్రకటనా లేదు
- పేరుకుపోయిన ఫీజు రీయింబర్స్‌మెంట్– వసతి దీవెన బకాయిలు
- అటకెక్కుతున్న ఉన్నత చదువులు
- నెలకు రూ.3 వేలు భృతి మాట నీటిమూటే..
- ఆందోళనలో విద్యార్థులు, యువత
- వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు

సాక్షి ప్రతినిధి, బాపట్ల: ''అధికారంలోకి రాగానే 20 లక్షల ఉద్యోగాలు ఇస్తాం.. ఉద్యోగాలు ఇవ్వడం ఆలస్యమైతే అప్పటివరకూ నెలకు రూ.3 వేల నిరుద్యోగ భృతి ఇస్తాం.. కళలకు రెక్కల పథకం ద్వారా రుణాలు ఇస్తాం.. ఎయిడెడ్ కళాశాలల్లో ప్రైవేట్ పీజీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ పునరుద్ధరణ... కాలేజీలకే రుసుం చెల్లించి విద్యార్థులకు సర్టిఫికెట్ చిక్కులు లేకుండా చేస్తాం.. జీవో 117 రద్దు... డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విదేశీ విద్య పథకం పునరుద్ధరణ.. ఎన్డీయే ప్రభుత్వం తెచ్చిన 10 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తాం.. మెగా డీఎస్సీ''... అంటూ ఎన్నికల సమయంలో టీడీపీ అధినేత చంద్రబాబు కురిపించిన వరాల జల్లు. ఆయన మాటలు నమ్మిన యువత ఓట్ల వర్షం కురిపించింది. చంద్రబాబు అధికారం చేపట్టారు. తీరా పది నెలలు గడిచింది. మెగా డీఎస్సీ ప్రకటన లేదు.. ఉద్యోగాల ప్రకటనలు లేవు... భృతి లేదు.. ఫీజు రీయింబర్స్‌మెంట్ లేదు... దీంతో విద్యార్థుల చదువులు అటకెక్కుతున్నాయి. నిరుద్యోగుల్లో నిరాశ, నిస్పృహలు పెరుగుతున్నాయి. అయినా కూటమి ప్రభుత్వంలో చలనం లేదు. ఈ నేపథ్యంలో విద్యార్థులు, యువతకు అండగా నిలవాలని భావించిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పోరు బాటకు పిలుపునిచ్చారు. బుధవారం బాపట్లలో యువత పోరు సాగనున్నది.



విద్యార్థులకు ట్యాబ్‌లు...

జిల్లా వ్యాప్తంగా 14,582 మందికి రూ.53.95 కోట్లు ఖర్చుచేసి ట్యాబ్‌లు పంపిణీచేశారు. విద్యాభివృద్ధిలో భాగంగా జిల్లాలో 1433 పాఠశాలల పరిధిలో రూ.304 కోట్లు ఖర్చుచేసి 2046 పనులను పూర్తిచేశారు. పాఠశాలల్లో తాగునీరు, విద్యుత్ సౌకర్యం, ఫర్నీచర్, గ్రీన్ చాక్ బోర్డులు, కిచెన్ షెడ్లు, ఇంగ్లీషు ల్యాబ్, పెయింట్స్, మరుగుదొడ్లు తదితర సౌకర్యాలు కల్పించారు.

ఇంటికొక నిరుద్యోగి....

జిల్లాలో 459 గ్రామపంచాయతీల పరిధిలో 944 గ్రామాలు ఉండగా వాటి పరిధిలో 4,97,000 గృహాలు ఉన్నాయి. ఈ లెక్కన ఇంటికొకరు అనుకున్నా జిల్లా వ్యాప్తంగా దాదాపు 5 లక్షల మంది నిరుద్యోగులు ఉన్నారు. వారంతా ఉద్యోగాలతో పాటు తక్షణ సాయంగా నిరుద్యోగ భృతిని ఆశిస్తున్నారు. ఇంటికొకరికి నిరుద్యోగ భృతి అనుకుంటే నెలకు రూ.149.10 కోట్లు చొప్పున చెల్లించాల్సి వుంది. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ఉద్యోగాలు కల్పించడంతోపాటు ఉద్యోగాలు దక్కనివారికి నిరుద్యోగ భృతి ఇచ్చి మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ఇలా..

వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రభుత్వం చదువుకున్న యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించింది. జిల్లాలో 477 గ్రామ, వార్డు సచివాలయాలు ఏర్పాటుచేసి 5,247 ఉద్యోగాలు కల్పించింది. పట్టణ, గ్రామీణ ప్రాంతాల పరిధిలో వేలాది మందికి వలంటీర్ ఉద్యోగాలు ఇచ్చింది. 348 హెల్త్ క్లినిక్‌లు ఏర్పాటు చేసి 348 ఎంఎల్‌హెచ్‌పీ ఉద్యోగాలు కల్పించింది. ఇవికాకుండా హౌస్ సోర్సింగ్ ఉద్యోగాలు ఇచ్చింది. ఇక ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా మార్చింది. పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు పెంచి వారి శ్రమను గుర్తించింది. ఇవి కాకుండా ఎంఎస్ఎంఈల ద్వారా జిల్లాలో 705 యూనిట్లు ఏర్పాటుచేసి వారికి రూ.110.69 కోట్ల మేర రాయితీలు కల్పించింది.

బకాయిలు వెంటనే విడుదల చేయాలి



ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా కూటమి పభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి దీవెన బకాయిలు రూ.4,600 కోట్లు తక్షణం చెల్లించాలి. దీంతోపాటు మెడికల్ కళాశాల ప్రైవేటీకరణ ప్రతిపాదలను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకొని పేద విద్యార్థులకు వైద్య విద్యను అందుబాటులోకి తీసుకరావాలి. అలా చేయని పక్షంలో వైఎస్సార్ సీపీ ఉద్యమాన్ని ఉధృతం చేస్తుంది.

– మాచవరపు రవికుమార్, రాష్ట్రకార్యదర్శి, వైఎస్సార్ సీపీ విద్యార్థి విభాగం

డీఎస్సీ ప్రకటించాలి



అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ ఫైల్‌పై తొలి సంతకం చేశారు. సంతకం చేసి పది నెలలైనా అతీగతీలేదు. తక్షణం డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వాలి. నిరుద్యోగులకు 20 లక్షల ఉద్యాగాలు ఇస్తామని, ఉద్యోగం రాని వారికి నెలకు రూ.3 వేలు భృతి ఇస్తామని హామీ ఇచ్చి ఎన్నికల్లో ఓట్లు వేయించుకున్నారు. ఉద్యోగం రాని వారికి భృతి ఇవ్వాలి.

–బొంత విజయకుమార్, బీకాం, బీపీఈడీ, బల్లికురవ

ప్రభుత్వం మాట నిలబెట్టుకోవాలి



బీటెక్ పూర్తిచేసి మూడేళ్లు దాటింది. ఉద్యోగవకాశాలు రాలేదు. ఎన్నికల సమయంలో చంద్రబాబు, కూటమి నేతలు అధికారంలోకి రాగానే ఉద్యోగాలు ఇస్తామన్నారు. ఉద్యోగాలు కల్పించడం ఆలస్యమైతే నిరుద్యోగ భృతికింద నెలకు రూ.3 వేలు ఇస్తామన్నారు. అధికారంలోకి వచ్చి పది నెలలు అవుతున్నా రెండూ ఇవ్వలేదు. ఇప్పటికైనా ప్రభుత్వం మాట నిలబెట్టుకోవాలి.

–దేవరకొండ అవినాష్, బీటెక్, బాపట్ల

న్యూస్‌రీల్

ఏసీబీ వలలో పరిశ్రమల ప్రోత్సాహకాధికారి

రూ.40 వేలు లంచం తీసుకుంటుండగా పట్టుకున్న అధికారులు



అద్దంకి: పీఎంఈజీపీ రుణం ఇప్పించేందుకు దరఖాస్తుదారుల నుంచి డిమాండ్ చేసిన నగదు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు బాపట్ల జిల్లా పరిశ్రమల ప్రోత్సాహకాధికారి(ఏపీవో)ను పట్టుకున్నారు. వివరాలు.. బాపట్ల జిల్లా సంతమాగులూరుకు చెందిన వీర్ల రమేష్ బాబు తన గ్రామంలో డైరీ ఫాం పెట్టి వ్యాపారం చేసుకునేందుకు ప్రధానమంత్రి ఉపాధి కల్పనా పథకం(పీఎంఈజీపీ)కోసం వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకున్నాడు. అద్దంకికి చెందిన మరో వ్యక్తి కూడా దరఖాస్తు చేసుకున్నాడు. ఈ క్రమంలో వీరిరువురినీ జిల్లా కేంద్రం బాపట్ల డీఐసీలో ఏపీవోగా పనిచేసే తన్నీరు ఉమాశంకర్ ఒక్కో దరఖాస్తుకు రూ.20 వేలు డిమాండ్ చేశాడు. దరఖాస్తుదారులకు ఆ లంచం అధికారికి ఇవ్వడం ఇష్టం లేక వారు గుంటూరులోని ఏసీబీ అధికారులను కలిసి రిపోర్టు చేశారు. ఆ అధికారి దరఖాస్తుదారులను మంగళవారం అద్దంకిలోని కేఅండ్‌కే కన్సల్‌టెన్సీ వద్ద రూ.40 వేలు మధ్యవర్తి అయిన కమ్మ కిశోర్‌బాబు అనే ప్రైవేటు వ్యక్తి ద్వారా తీసుకుంటుండగా, పక్కా ప్లాన్‌తో వచ్చిన ఏసీబీ అధికారులు ఇరువురినీ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఏసీబీ అధికారి మహేందర్ మాతే మాట్లాడుతూ అరెస్ట్ చేసిన ఇరువురిని బుధవారం విజయవాడలోని ఏసీబీ ప్రత్యేక న్యాయస్థానంలో హాజరు పరుస్తామని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా లంచం అడిగితే సంబంధిత జిల్లా ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేయాలని చెప్పారు. ఎవరైనా లంచం అడిగితే టోల్‌ఫ్రీ నెంబర్ 1064కు కాల్ చేయాలని చెప్పారు.

రేపు ఎయిమ్స్‌లో వాక్‌థాన్



మంగళగిరి: నగర పరిధిలోని ఆల్ ఇండియా మెడికల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్సెస్(ఎయిమ్స్) ఆవరణలో వాక్‌థాన్ నిర్వాహకులు వి.నేహ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రపంచ కిడ్నీ దినోత్సవం సందర్భంగా నెఫ్రాలజీ విభాగం ఆధ్వర్యంలో ఈనెల 13న గురువారం ఉదయం 6 గంటల నుంచి 7.30 గంటల వరకు వాక్‌థాన్ నిర్వహించనున్నట్టు వెల్లడించారు. ఎయిమ్స్ ఆవరణలోని ఆడిటోరియంలో నిర్వహించే సమావేశంలో కిడ్నీ ప్రాముఖ్యంపై అవగాహన కల్పించనున్నట్టు వివరించారు.


యార్డులో 1,44,323 బస్తాలు మిర్చి విక్రయం



కొరిటెపాడు(గుంటూరు): గుంటూరు మార్కెట్ యార్డుకు మంగళవారం 1,38,953 బస్తాల మిర్చి రాగా గత నిల్వలతో కలిపి ఈ–నామ్ విధానం ద్వారా 1,44,323 బస్తాలు అమ్మకాలు జరిగాయి. నాన్ ఏసీ కామన్ రకం 334, నంబర్–5, 273, 341, 4884, సూపర్–10 రకాల సగటు ధర రూ.9,500 నుంచి రూ.14,500 వరకు పలికింది. నాన్ ఏసీ ప్రత్యేక రకం తేజ, బాడిగ, దేవనూరు డీలక్స్ రకాల సగటు ధర రూ.10,000 నుంచి రూ.14,000 వరకు ధర లభించింది. తాలు రకం మిర్చికి రూ.5,000 నుంచి రూ.7,500 వరకు ధర పలికింది. అమ్మకాలు ముగిసే సమయానికి యార్డులో ఇంకా 69,551 బస్తాలు నిల్వ ఉన్నట్లు యార్డు ఉన్నతశ్రేణి కార్యదర్శి ఎ.చంద్రిక తెలిపారు.

మహిమాన్విత క్షేత్రం శింగరకొండ

- కొండపైన లక్ష్మీనరసింహస్వామి, కొండ కింద ప్రసన్నాంజనేయస్వామి
- దక్షిణాభిముఖంగా వెలసిన ప్రసన్నాంజనేయస్వామి విశిష్టత
- క్షేత్రదర్శనం సర్వపాపల నివారిణి భక్తుల నమ్మకం
- నేటి నుంచి 70వ వార్షిక తిరునాళ్ల ప్రారంభం
- తిరునాళ్లకు ఏర్పాట్లు పూర్తి
- ప్రత్యేక ఆకర్షణగా విద్యుత్ ప్రభలు



శింగరకొండ ప్రసన్నాంజనేయదేవస్థానం

అద్దంకి రూరల్: కోరిన కోర్కెలు తీర్చే స్వామిగా భక్తులు నమ్మకంతో మహిమాన్విత క్షేతంగా విరాజిల్లుతోంది బాపట్ల జిల్లా అద్దంకి మండలంలోని శింగరకొండ క్షేత్రం. కొండపైన లక్ష్మీ నరసింహస్వామి, కొండకింద ప్రసన్నాంజనేయస్వామి నెలకొన్నారు. శింగరకొండ క్షేత్రం 14వ శతాబ్దం నాటికే కొండపై లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం భక్తుల పూజలందుకుంటోంది. సుమారు 150 సంవత్సరాల కిందట లక్ష్మీనరసింహ స్వామి వారి దేవాలయ ప్రాంగణంలో ధ్వజస్తంభం ప్రతిష్ట జగుతుండగా తేశి తటాకం ఒడ్డున ప్రసన్నాంజనేయ స్వామి విగ్రజోవంతమైన యోగీశ్వరుడు కొండ దిగువున ప్రసన్నాంజనేయస్వామి విగ్రహం పూజించి అదృశ్యమయ్యారు. ఆ అద్భుతాన్ని కొండ మీద నుంచి చూసిన భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారిని పూజించి తరించారు. అప్పటి నుంచి శింగరకొండలో వెలసిన ప్రసన్నాంజనేయస్వామివారి దేవస్థానం దివ్య క్షేత్రమై విరాజిల్లుతోంది.

దక్షిణాభిముఖం ఆలయం విశిష్టత

శ్రీరామచంద్రుడు ఆజ్ఞ మేరకు సీతమ్మ తల్లిని వెతుకుతూ దక్షిణ పథంగా బయలుదేరిన ఆంజనేయుడు ఇక్కడ కొంత సేపు విశ్రాంతి తీసుకున్నాడని ఒక నమ్మకం. అందువల్లనే ఈ క్షేత్రంలో ప్రసన్నాంజనేయుడు నెలవై ఉన్న దేవాలయం దక్షిణాముఖంగా ఉంది. అన్ని దేవాలయాలు తూర్పు ఉత్తర ముఖ ద్వారాలు కలిగి ఉండగా ఒక్క శింగరకొండ క్షేత్రం దక్షిణాభిముఖం కలిగి ఉండటం విశేషం.



ప్రసన్నాంజనేయస్వామి



లక్ష్మీనరసింహస్వామి

క్షేత్ర దర్శనం సర్వపాపాల నివారిణి

కొండపైనున్న లక్ష్మీనరసింహస్వామి, కొండ కింద ప్రసన్నాంజనేయుడి దేవాలయాలతో ఉభయ దేవతా క్షేత్రంగా పేరుపొందిన శింగరకొండ క్షేత్రం దర్శనం సర్వపాపల నివారిణిగా భక్తుల నమ్మకం. ప్రతి మంగళ, శనివారాల్లో విశేషపూజలు, ఉగాది, శ్రీరామనవమి, హనుమజ్జయంతి, ముక్కోటి, సంక్రాంతి, తిరునాళ్లకు భక్తులు లక్షల సంఖ్య వచ్చి స్వామివారిని దర్శించుకుని ఆశీస్సులు పొందుతారు.

తిరునాళ్ల ఏర్పాట్లు పూర్తి

- ఆర్డీఓ చంద్రశేఖర్ నాయుడు
- డ్రోన్ పర్యవేక్షణ, సీసీ కెమెరాల నిఘా

అద్దంకి: శింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి 70వ వార్షిక తిరునాళ్లకు ఏర్పాట్లు పూర్తయినట్లు చీరాల ఆర్డీఓ చంద్రశేఖర్‌నాయుడు అన్నారు. శింగరకొండలోని ఈఓ కార్యాలయంలో మంగళవారం రెండో సమన్వయ కమిటీ సమావేశాన్ని ఆర్డీఓ నిర్వహించారు. ఆర్డీవో మాట్లాడుతూ తిరునాళ్లకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అన్ని శాఖల అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. ఆయా శాఖల ద్వారా చేయాల్సిన ఏర్పాట్లను పరిశీలించారు. అత్యవసర సర్వీసులకు, అధికారులకు ప్రత్యేక పాస్‌లు జారీ చేశామని చెప్పారు. సత్రాలకు సంబంధించి అవసరమైన సరుకులు ముందుగానే తెచ్చి పెట్టుకోవాలన్నారు. తిరునాళ్ల రోజు ఆయా సత్రాల వద్దకు మధ్యాహ్నం మూడు గంటల వరకు మాత్రమే వాహనాలను అనుమతిస్తామని చెప్పారు. భక్తులు, సత్రాల యజమానులు, దుకాణాల వారు, అధికారులు సమన్వయంతో పనిచేసి తిరునాళ్ల విజయవంతమయ్యేలా సహకరించాలని కోరారు.



మాట్లాడుతున్న ఆర్డీఓ

పటిష్ట బందోబస్తు

తిరునాళ్లలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటుచేస్తున్నట్లు డీఎస్పీ మొయిన్ చెప్పారు. ప్రభలపై ఒంటి గంట వరకు మాత్రమే సాంస్కృతిక కార్యక్రమాలకు అనుమతి ఉందన్నారు. ఎక్కడైనా అశ్లీల కార్యక్రమాలు నిర్వహిస్తే కేసులు నమోదుతో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశం ఈఓ తిమ్మనాయుడు అధ్యక్షతన నిర్వహించారు. ఎంపీడీవో సింగయ్య, తహసీల్దార్ శ్రీచరణ్, సీఐ సుబ్బరాజు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

14న ప్రధాన తిరునాళ్ల

క్రోధి నామ సంవత్సరం ఫాల్గుణ శుద్ధ త్రయోదశి నుంచి పౌర్ణమి వరకు బుధవారం నుంచి ఈనెల 14వ తేదీ వరకు 70వ వార్షిక తిరునాళ్ల జరుగుతోంది. 14వ తేదీ జరిగే ప్రధాన తిరునాళ్ల రాత్రికి భక్తులు ఏర్పాటు చేసే విద్యుత్ ప్రభలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి.

క్షేత్రాన్ని చేరుకునే మార్గం

ఒంగోలు నుంచి బస్సులో అద్దంకి చేరుకున్న తరువాత అద్దంకి నుంచి 10 కిలోమీటర్ల దూరంలో ఉన్న శింగరకొండకు ప్రతి 30 నిమిషాలకు బస్సు సౌకర్యం ఉంది. హైదరాబాద్ వైపు నుంచే వచ్చే వారు సంతమాగులూరు మండలం పుట్టావారిపాలెం జంక్షన్ నుంచి నామ్ హైవేపై నేరుగా రావచ్చు. తిరునాళ్ల ప్రత్యేక రోజుల్లో అద్దంకి నుంచి ప్రత్యేక బస్సులు నడుస్తాయి.

స్టాకు రికార్డుల్లో తేడానా?

- రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు బత్తుల పద్మావతి
- బియ్యం, గుడ్లు, చిక్కీల్లో వ్యత్యాసంపై ఆగ్రహం
- తప్పు చేసిన వారికి మెమోలు జారీ చేయాలని డీఈఓకి సిఫారసు



పాఠశాలలో రికార్డులు తనిఖీ చేస్తున్న కమిషన్ సభ్యురాలు బత్తుల పద్మావతి

పర్చూరు(చినగంజాం): రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమీషన్ సభ్యురాలు బత్తుల పద్మావతి మంగళవారం పర్చూరులోని పలు పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా ముందుగా ట్రైబల్ వెల్ఫేర్ బాలుర గురుకుల పాఠశాలను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించి విస్తుపోయారు. పాఠశాలలోని స్టాకుకు రికార్డుల్లో నమోదు చేసిన లెక్కలకు తేడాలు కనిపించడంతో ప్రిన్సిపాల్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యనభ్యసించే తరగతి గదుల్లోనే పిల్లలు నిద్రించడంపై పాఠశాల సిబ్బందిని వివరణ కోరారు. పాఠశాల ప్రిన్సిపాల్‌కు మెమో జారీ చేయాలని ఉన్నతాధికారులకు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేశారు. పాఠశాల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పాఠశాల సమీపంలోని రెండు వైన్‌షాపులను తొలగించాలని ఎస్పీకి ఫోన్ చేసి సమాచారం అందించారు. పాఠశాల హిందీ ఉపాధ్యాయుడు పిల్లలను విపరీతంగా కొడుతున్నారన్న విషయం విద్యార్థులు కమిషన్ సభ్యురాలి దృష్టికి తీసుకొని వెళ్లారు. దీంతో ఆమె వెంటనే విచారణ జరిపి సదరు ఉపాధ్యాయుడికి చార్జి మెమో జారీ చేయాలని డీఈఓని ఆదేశించారు. అనంతరం ఎంపీయూపీ పాఠశాలను తనిఖీ చేసి పాఠశాల స్టాక్ గదిలో చిక్కీలు పడి ఉండటాన్ని గమనించి అసహనం వ్యక్తం చేశారు. పాఠశాల హెచ్ఎంను సంజాయిషీ కోరారు. రికార్డులను తనిఖీ చేసిన స్టాకుకి.. ఉన్న స్టాకుకి తేడాలను గమనించి ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాల హెచ్ఎం తీరుబాగోలేదని ఆయనకు మెమో జారీ చేయాలని డీఈఓకి ఫోన్ చేసి చెప్పారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య 114 మంది ఉంటే మధ్యాహ్న భోజనం సమయానికి సగం మంది మాత్రమే తినడంపై ఆరా తీశారు. అనంతరం పర్చూరులోని పలు ప్రైవేట్ పాఠశాలలను తనిఖీ చేసి అక్కడ నెలకొన్న అసౌకర్యాలపై ఆమె తీవ్రంగా స్పందించారు. మండల విద్యాశాఖాధికారి వెంకటరామయ్య, సీడీపీఓ సుభద్ర, ఏఎస్ఐ సురేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



క్లుప్తంగా

బ్యాంకు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

చీఫ్ మేనేజర్ వర్ల ఆనందబాబు



బాపట్ల: బ్యాంకు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంకు యూనియన్స్ ఆధ్వర్యంలో మంగళవారం బాపట్లలోని ఎస్‌బీఐ వద్ద నిరసన చేపట్టారు. బాపట్ల ఎస్‌బీఐ చీఫ్ మేనేజర్ వర్ల ఆనందబాబు మాట్లాడుతూ బ్యాంకు ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఉద్యోగులకు ఐదు రోజులు పనిదినాలు వర్తింపచేయాలని, పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని, కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని, గ్రాడ్యూటీ అమౌంట్‌ను పెంచి సెంట్రల్ ఉద్యోగులతో సరి సమానంగా ఇవ్వాలని కోరారు. నిరసన కార్యక్రమంలో యూనియన్ నాయకులు పి.అనిల్, పి.యలమంద, ఎస్.కె.ముజుఫర్, ఐ.శ్రీనివాస్, తులసీ, సీహెచ్ ఉమామహేష్, వి.బాబురావు, స్వాములు తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరం రైళ్లు తాత్కాలిక రద్దు

లక్ష్మీపురం: సౌత్ సెంట్రల్ రైల్వే గుంటూరు డివిజన్ మీదుగా ధర్మవరం రైల్వేస్టేషన్‌కు వెళ్లాల్సిన రైళ్లు అనంతపురం వరకు మాత్రమే అనుమతిస్తున్నట్లు డివిజన్ సీనియర్ డీసీఎం ప్రదీప్‌కుమార్ తెలిపారు. ధర్మవరం స్టేషన్ ప్లాట్ ఫారం 5లో పలు అభివృద్ధి పనులు జరుగుతున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. రైలు నంబర్ 17215 మచిలీపట్నం-ధర్మవరం రైలు ఈనెల 12 నుంచి 30వ తేదీ వరకు మచిలీపట్నం స్టేషన్ నుంచి బయలుదేరి అనంతపురం స్టేషన్ వరకు మాత్రమే ప్రయాణిస్తుందని తెలిపారు. రైలు నంబర్ 17216 ధర్మవరం-మచిలీపట్నం రైలు ఈనెల 13వ తేదీ నుంచి 31వ తేదీ వరకు అనంతపురం నుంచి మచిలీపట్నం వరకు మాత్రమే నడుస్తుందన్నారు. ప్రయాణికులు ఈ విషయాన్ని గమనించి సహకరించాల్సిందిగా కోరారు.

సముద్ర తాబేళ్లను రక్షించాలి

జిల్లా అటవీశాఖాధికారి భీమయ్య


సముద్రంలోకి తాబేలు పిల్లలను వదలిపెడుతున్న భీమయ్య

చినగంజాం: సముద్రపు తాబేళ్లు అంతరించి పోకుండా కాపాడాలని జిల్లా అటవీశాఖాధికారి ఎల్.భీమయ్య అన్నారు. కుంకుడుచెట్లపాలెం తీర ప్రాంతంలో ఆంధ్రప్రదేశ్ అటవీ శాఖ, ట్రీ ఫౌండేషన్, ఐటీసీ బంగారు భవిష్యత్ వారు నిర్వహిస్తున్న సముద్ర తాబేళ్ల సంరక్షణ కేంద్రం నుంచి మంగళవారం తాబేలు పిల్లలను సముద్రంలోనికి వదలిపెట్టారు. ఈ ఏడాది జిల్లాలో మొట్టమొదటిసారిగా 107 తాబేలు పిల్లలను జిల్లా అటవీ శాఖ అధికారి ఎల్.భీమయ్య చేతుల మీదుగా సముద్రంలోనికి వదిలారు.

కుంకుడుచెట్లపాలెం సముద్ర తాబేళ్ల సంరక్షణ కేంద్రంలో మంగళవారం వరకు 14 తల్లి తాబేళ్ల నుంచి 1480 గుడ్లు సేకరించినట్లు తెలిపారు. జనవరి 18వ తేదీ ఒక తల్లి తాబేలు నుంచి సేకరించిన 115 గుడ్లు నుంచి మంగళవారం వచ్చిన 107 పిల్లలను సురక్షితంగా వదలిపెట్టారు. డీఎఫ్ఓ మాట్లాడుతూ సముద్రపు తాబేలు అంతరించి పోయే జాతుల్లో ఉందని అటవీ శాఖ కాపాడే ప్రయత్నం చేస్తోందన్నారు.

మత్స్యకారులతోపాటు పర్యావరణానికి తాబేలు సహాయకారిగా ఉంటుందని వాటి మనుగడకు భంగం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సముద్రపు తాబేళ్ల గురించి ఏదైనా సమాచారం తెలిస్తే తమ సముద్ర తాబేళ్ల రక్షణ దళ సభ్యులకు తెలియపరచాలని కోరారు. జిల్లా సమన్వయ కర్త శవనం చంద్రారెడ్డి, సముద్ర తాబేళ్ల రక్షణ దళ సభ్యులు కారాని శ్రీను, వాయల జాలయ్య, కె.వెంకటేష్, నాగయ్య, పోలయ్య, గోపిరాజు పాల్గొన్నారు.

కల్తీకి పాల్పడితే కఠిన చర్యలు


మాట్లాడుతున్న ఫుడ్ సేఫ్టీ ట్రెయినర్ కలకండ ప్రవీణ్‌కుమార్

బాపట్ల: ఆహార పదార్థాలలో కల్తీకి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఫుడ్ సేఫ్టీ ట్రెయినర్ కలకండ ప్రవీణ్‌కుమార్ హెచ్చరించారు. ఫుడ్ సేఫ్టీపై మంగళవారం స్థానిక ఆహార భద్రత శిక్షణా కార్యాలయంలో హోటల్ వ్యాపారులకు ఆహార భద్రతపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలన్నారు. లేనిపక్షంలో అపరాధ రుసుం విధిస్తామని హెచ్చరించారు. జిల్లా గెజిటెడ్ ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ దేవరాజు మాట్లాడుతూ కల్తీ ఆహారం ద్వారా ఏ వ్యక్తికైనా ప్రాణహానీ జరిగితే రూ.10 లక్షల జరిమానా విధిస్తామని చెప్పారు. జిల్లా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ ప్రణీత్ మాట్లాడుతూ ఆహార పదార్థాల అమ్మకాల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో జాతీయ కన్స్యూమర్ ఫెడరేషన్ వైస్ ప్రెసిడెంట్ చదలవాడ హరిబాబు, బాపట్ల జిల్లా ఫాస్టాక్ మేనేజర్ నవీన్, స్థానిక ఫాస్టాక్ ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ గోపి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్‌ను ఢీ కొట్టిన కారు

- ముగ్గురికి గాయాలు
- హైవేపై చెల్లాచెదురుగా పడిన కలప


ప్రమాద ధాటికి డివైడర్‌పై పడిన ట్రాక్టర్ డ్రైవర్ వెంకటేష్, నిలిచిపోయిన వాహనాలు

మార్టూరు: స్థానిక జాతీయ రహదారిపై మంగళవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు గాయపడగా కొంతసేపు ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. మండలంలోని ద్వారకపాడు గ్రామానికి చెందిన దాసరి వెంకటేష్ భూమి నుంచి పెకలించిన చెట్ల మొదళ్లను ట్రాక్టర్‌పై మార్టూరు నుంచి ఒంగోలు వైపు వెళ్లే జాతీయ రహదారిపై తరలిస్తున్నాడు. కాగా ఒంగోలుకు చెందిన హరికృష్ణ, వెంకటేశ్వర్లు అనే ఇద్దరు వ్యక్తులు కారులో అదే మార్గంలో ఒంగోలు వెళుతున్నారు. స్థానిక ఏలూరు క్యాంపు కార్యాలయానికి సమీపంలోకి వెళ్లగానే ముందు వెళ్తున్న ట్రాక్టర్ను వెనుక నుంచి బలంగా ఢీకొట్టారు. ప్రమాద ధాటికి ట్రక్కులోని చెట్ల మొదళ్లు రహదారి మొత్తం చెల్లా చెదురుగా పడి రోడ్డు మొత్తం వ్యాపించాయి. దీంతో ఒంగోలు వైపు వెళ్లే వాహనాల రాకపోకలు కొంతసేపు నిలిచిపోయాయి. ట్రాక్టర్ డ్రైవర్ వెంకటేష్ రహదారి పక్కనగల డివైడర్‌పై ఎగిరిపడి అపస్మారక స్థితికి చేరుకున్నాడు. కారు డ్రైవర్ హరికృష్ణకు కుడి చేయి విరగ్గా మరో వ్యక్తి వెంకటేశ్వర్లుకు ముక్కు పెదవులు పగిలి రక్తస్రావం జరిగింది. సమాచారం అందుకున్న హైవే అంబులెన్స్ సిబ్బంది ట్రాక్టర్ డ్రైవర్ వెంకటేషను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. హైవే పెట్రోలింగ్ సిబ్బంది డేవిడ్, అజయ్కుమార్, క్రేన్ సహాయంతో రహదారికి అడ్డంగా పడి ఉన్న కారును పక్కకు తరలించారు. చెల్లాచెదురుగా పడి ఉన్న చెట్ల మొదళ్లను స్థానికుల సాయంతో పక్కకు నెట్టి ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు.

ఆటో డ్రైవర్‌కు రెండేళ్ల జైలు శిక్ష

- రూ. 2,500 జరిమానా
- వ్యక్తి మరణానికి కారణమైన కేసులో కోర్టు తీర్పు

చీరాల రూరల్: ఆటోను అతివేగంగా.. అజాగ్రత్తగా నడిపి వ్యక్తి మరణానికి కారణమైన ఆటో డ్రైవర్‌కు రెండేళ్ల జైలు శిక్షతో పాటు రూ.2,500 జరిమానా విధించారు. రెండో నిందితునిగా ఉన్న మరో వ్యక్తికి రూ.1,000 జరిమానా విధిస్తూ చీరాల అసిస్టెంట్ సెషన్స్ జడ్జి కోర్టు మంగళవారం తీర్పును వెలువరించినట్లు ఎస్పీ తుషార్ డూడీ తెలిపారు. వివరాలు.. ఈపురుపాలెం శివారు ఆటోనగర్ సమీపంలో 2018లో యంద్రపాటి సునీల్‌కుమార్ అనే వ్యక్తి తన ఆటోను అతివేగంగా అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా నడిపి మరో ఆటోను ఢీకొట్టాడు. ఈ సంఘటనలో ఆటోలో ప్రయాణిస్తున్న వెల్లిసేని వెంకట వినోద్‌కుమార్ మృతి చెందగా, పంచికట్ల జోగేశ్వరరావుకు గాయాలయ్యారు. అప్పటి రూరల్ సీఐ పి.భక్తవత్సలరెడ్డి కేసు నమోదుచేసి నిందితులను అరెస్టుచేశారు. అడిషనల్ పీపీ పద్మజ ప్రాసిక్యూషన్ తరఫున కోర్టులో వాదనలు వినిపించారు. కేసు పూర్వాపరాలను పూర్తిగా విచారించిన అసిస్టెంట్ సెషన్స్ జడ్జి న్యాయమూర్తి ఎం.సుధ.. వ్యక్తి మరణానికి కారణమైన మొదట ముద్దాయి యంద్రపాటి సునీల్‌కుమార్‌కు రెండేళ్ల జైలుశిక్షతోపాటు రూ.2,500 జరిమానా విధించారు. రెండో ముద్దాయి కంపా శరత్‌కు రూ.1,000 జరిమానా విధించారు. అప్పటి రూరల్ సీఐ పి.భక్తవత్సలరెడ్డి, కోర్టు లైజన్ యద్దనపూడి శ్రీను, కోర్టు హెడ్‌కానిస్టేబుల్ సీహెచ్ శ్రీనివాసరావు, హోంగార్డు డి.శ్రీనివాస రెడ్డిలను ఎస్పీ అభినందించారు.

రేంజ్‌లో 11 మందికి ఎస్‌ఐలుగా, నలుగురికి ఏఎస్‌ఐలుగా ఉద్యోగోన్నతి


ఎస్‌ఐలతో రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి

నగరంపాలెం: ప్రతిఒక్కరూ బాధ్యతతో సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి అన్నారు. గుంటూరు రేంజ్ పరిధిలోని పలు జిల్లాలకు చెందిన 11 మంది ఏఎస్‌ఐ (సివిల్)లకు ఎస్‌ఐ (సివిల్)లుగా, నలుగురు హెడ్ కానిస్టేబుళ్ల (ఏఆర్)కు ఏఎస్‌ఐ (ఏఆర్)లుగా ఉద్యోగోన్నతి కల్పించి, జిల్లాలు కేటాయించారు. ఈ మేరకు ఉద్యోగోన్నతి పొందిన ఎస్‌ఐలు, ఏఎస్‌ఐలు మంగళవారం గుంటూరు కలెక్టర్ బంగ్లా రోడ్డులోని ఐజీ కార్యాలయంలో ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠిని మర్యాదపూర్వకంగా కలిశారు.

ఎస్‌ఐలు ఎస్.శ్రీనివాసరెడ్డి తిరుపతి జిల్లాకు, వీఎస్ మల్లేశ్వరరావు, పి.ప్రమీల, ఆర్.కొండయ్య, డి.రాజ్యం, డి.శ్రీనివాసరావు, పి.సుబ్బారావు, బీ.శ్రీనివాసరావు, వై.రాజులు, ఎండి.అబ్దుల్‌హఫీజ్, షేక్.ఎస్.రసూల్‌ను గుంటూరు జిల్లాకు, ఏఆర్ ఏఎస్‌ఐలు పి.మోహన్‌రావు శ్రీపొట్టిశ్రీరాముల నెల్లూరు జిల్లా, షేక్.మస్తాన్, కె.శీను తిరుపతి జిల్లాకు, కె.శివకుమార్‌ను పల్నాడు జిల్లాకు కేటాయించారు.

రైల్వే సేవా పురస్కార్ అందజేత


రైల్వే సేవా పురస్కారాలు అందుకున్న అధికారులను అభినందిస్తున్న డీఆర్ఎం ఎం.రామకృష్ణ

లక్ష్మీపురం: సౌత్ సెంట్రల్ రైల్వే గుంటూరు రైల్వే డివిజన్ పరిధిలోని 69వ రైల్వే సేవా పురస్కార్ వేడుకలను ప్రతి ఏటా పండుగ వాతావరణంలో నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని డివిజన్ డీఆర్ఎం ఎం.రామకృష్ణ అన్నారు. స్థానిక పట్టాభిపురంలోని రైల్వే డివిజన్ కార్యాలయంలో మంగళవారం 69వ రైల్వే వీక్ అవార్డ్స్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ అవార్డులను 2024లో ప్రతిభ కనబరిచినందుకు అధికారి, ఉద్యోగులకు ఈ పురస్కారాలను అందజేయడం జరుగుతుందన్నారు. డివిజన్ పరిధిలోని 14 మంది అవార్డు గ్రహీతలుగా గుర్తించడం జరిగిందన్నారు. డివిజన్ అధికారి జి.రత్నం, గుంటూరు ఏడీఈఈ, ఎలక్ట్రిక్, మెయిన్ అధికారితో పాటు మరో 13 మంది వివిధ విభాగాలకు చెందిన సిబ్బంది ఉన్నారని తెలిపారు. అదేవిధంగా సౌత్ సెంట్రల్ రైల్వే జీఎం స్థాయిలో మూడు అవార్డులు, రైల్వే బోర్డు స్థాయిలో ఒక అవార్డును సాధించడంలో ప్రతి శాఖ అధికారి సిబ్బంది కృషి ఉందని వారందరిని అభినందించారు. అనంతరం రైల్వే సేవా పురస్కారాలను అందజేశారు. ఏడీఆర్ఎం సైమన్, సీనియర్ డీపీఓ షహబాజ్ హనూర్, సీనియర్ డీఈఎన్ కో-ఆర్డినేషన్ అనుషా, సీనియర్ డీఎంఈ మద్దాళి రవికిరణ్, సీనియర్ డీసీఎం ప్రదీప్‌కుమార్, డీసీఎం కమలాకర్‌బాబు పాల్గొన్నారు.

కారం మిల్లులలో విజిలెన్స్ తనిఖీలు

సుమారు రూ.21 లక్షలకు పైగా విలువచేసే కారం పొడి, పసుపు, ధనియాలు సీజ్

నగరంపాలెం: గుంటూరు నగరంలోని పలు కారం మిల్లుల్లో విజిలెన్స్, ఇతర ప్రభుత్వశాఖ అధికారులు మంగళవారం విస్తృత తనిఖీలు నిర్వహించారు. సుమారు రూ.21లక్షలకు పైగా విలువ చేసే కారం పొడి, మిరప కాయలు, పసుపు, ధనియాలు సీజ్ చేశారు. గుంటూరు రీజినల్ విజిలెన్స్ ఎస్పీ డి.సూర్య శ్రావణ్‌కుమార్ ఆదేశాల మేరకు చిలకలూరిపేటరోడ్డు శ్రీలక్ష్మీ గణపతి ఇండస్ట్రీస్ (కారం మిల్లు)లో విజిలెన్స్, తూనికలు-కొలతల శాఖ, వ్యవసాయ శాఖ, ఆహార నియంత్రణ, కార్మిక శాఖ అధికారులు సంయుక్తంగా సోదాలు చేశారు. ఎటువంటి రశీదులు, రికార్డుల్లేకుండా మిల్లు యాజమాని బండారు రవీంద్రకుమార్ వ్యాపారాన్ని నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. కొన్ని ట్రేడర్స్‌కు చెందిన స్టాక్స్ బిల్లులు లేకపోవడంతో, రూ.17.43 లక్షల విలువ చేసే 13,915 కిలోల కారం పొడి, రూ.3.14 లక్షల ఖరీదైన 1,815 కిలోల మిరప కాయలు, రూ.12 వేల విలువైన 75 కిలోల పసుపు, రూ.1.06 లక్షల ఖరీదు చేసే 1,320 కిలోల ధనియాలకు స్టాక్ రిజిస్టర్, బిల్లులు లేకపోవడాన్ని తనిఖీల్లో గుర్తించారు. కారం, మిరపకాయలు, పసుపు, ధనియాలు సీజ్ చేశారు. కారం పొడి నాణ్యతా ప్రమాణాలు పరిశీలనకై స్టేట్ ఫుడ్ లాబోరేటరీకి పంపించగా, యాజమానిపై కేసు నమోదు చేశారు.

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION

■ 10th,ఇంటర్(ఒకేసంగలో), డిగ్రీ(1-సంగలో) BA, B.Com, BSc, MA, MCom, MBA, MSc(All Groups) పాస్ గ్యారంటీ శిక్షణ, సంప్ర॥ శ్రీ వెంకటేశ్వర ఇన్‌స్టిట్యూట్, 2/11, బ్రాడీపేట, Gnt. 8555825538

REAL ESTATE

■ ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ ఫాం లాండ్ వెంచర్ లో పెట్టుబడి పెట్టండి 30 సంవత్సరాలు స్థిరమైన ఆదాయాన్ని పొందండి. 98880 84333

FOR RENT

■ గుంటూరు, విద్యానగర్, Opp: లిటిల్ ఫ్లవర్ స్కూల్, మయూర్ క్రిస్టల్ ద్యూ అపార్ట్‌మెంట్ నందు 3BHK ఫ్లాట్ బాడుగకు కలదు. సెల్:9704407573.

SERVICES

BUSINESS OFFER

■ మీరు లాభదాయకమైన వ్యాపారాన్ని ప్రారంభించండి, లేడీస్ శానిటరీ ప్యాడ్, బేబి డైపర్ మెషిన్, ప్లాస్టిక్ ఉద్యోగ్ స్థాపించండి, బైబ్యాక్ అగ్రిమెంట్‌తో (ప్రభుత్వంచే ఆమోదించబడినది) సంప్ర॥ 8376001873, 96430 10487, 8376089771, 011-25920179

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). 94757 50287

■ బంగారం కొనబడును. బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకి తీసుకుంటాం. ✆ 88024 89999

WANTED

■ ప్రముఖ కంపెనీ నందు పనిచేయుటకు ఉత్సాహవంతులైన స్త్రీ/పు॥ కావలెను. Age: 18 సం॥పైన Q:10th- డిగ్రీ, ఆకర్షణీయమైన సంపాదన. సంప్ర: 77024 73949

■ ఉచితంగా Solar Technician, MS-Office, Spoken English కోర్సులలో 3 నెలల వ్యవధిలో శిక్షణ ఇచ్చి 100% ఉపాధి చూపించబడును. ఉచిత భోజన & హస్టల్ వసతి. Q:10th, Inter, B.Tech and above (Pass/Fail) Add:గుంటూరు:9177133358, 9133444989

■ YD Infra Developers సంస్థ నందు జాబ్ చేయుటకు రిసెప్షనిస్ట్-1, ఎగ్జిక్యూటివ్స్-4 కావలెను. అర్హత:10th-డిగ్రీ, శాలరీ:13000 - 27000 అరండల్‌పేట 14/1,GNT. 9392005989

■ ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ MARAM VENKA REDDY INFRA గుంటూరు మరియు ఒంగోలు నందు పనిచేయుటకు మార్కెటింగ్ డైరెక్టర్స్, జనరల్ మేనేజర్స్, అసిస్టెంట్ జనరల్ మేనేజర్స్, డిజిటల్ మార్కెటింగ్ పర్సన్స్ మరియు అకౌంటెంట్స్ కావలెను. అనుభవం కలిగిన వారికి అధిక ప్రాధాన్యత ఇవ్వబడును. సంప్ర॥ ✆ 95159 80476, 80744 32717

■ కావలెను. కేర్ టేకర్స్, నర్సులు విజయవాడలో పేషంట్ల ఇళ్ళ వద్దనే ఉండి చూసుకొనుటకు అత్యధిక జీతం+వ+భో. ఆంధ్ర హోమ్ కేర్, VJA ✆ 91608 35559, 93473 80332

■ ప్రముఖ దంతవైద్యశాల నందు పని చేయుటకు అసిస్టెంట్స్ మరియు రిసెప్షనిస్ట్, హౌస్‌కీపింగ్ స్టాఫ్ కావలెను. సంప్ర: 95154 15343

■ Wanted Teachers (KG to X) Wanted Experienced Teachers for a Reputed English Medium School in GNT ✆ 63050 28254

■ We are hiring for the Jayalakshmi NEXA car Showroom Wanted Experience Relationship Managers. Contact: 91007 87054

■ కొత్తగా స్థాపించిన మా కంపెనీ నందు వర్క్ చేయుటకు యువతీ, యువకులు కావలెను. పార్ట్ టైం/ ఫుల్ టైం అవకాశాలు కలవు. 9014124476

■ ప్రముఖ ప్రైవేట్ సంస్థ నందు పనిచేయుటకు స్త్రీ, పురుషులు కావలెను. అర్హత: 10వ తరగతి పైబడిన జీతం:14,000/-+ Incentives + బైక్ సపోర్ట్ కలదు. ✆ 9573295650, 7675077767, 9398093511

■ శ్రీ లక్ష్మీ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులకు పేషంట్లకు సేవ చేయుటకు బేబికేర్, ఇంటి/వంట పనికి స్త్రీ/పు కావలెను. జీతం 18000-24000, రూం+మీల్స్ ఫ్రీ. 9347148051

■ ప్రముఖ కూల్‌డ్రింక్స్ కంపెనీలో గుంటూరు, పల్నాడు జిల్లాలో మార్కెటింగ్ చేయుటకు యువకులు కావలెను. జీ: 15,000+3000/- అర్హత : డిగ్రీ. సంప్ర॥ 9121469383

■ Kotak బ్యాంక్ అనుబంధ సంస్థలో పని చేయుటకు రిటైర్డ్, VRS కావలెను. అర్హత: SSC to PG, జీతం + PF + ESI, మెడికల్ బెనిఫిట్. ✆ 93912 41164

■ ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను పేషెంట్లను పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం జీ:20k ఫోన్ 8977639663, 8977639662

సాక్షి క్లాసిఫైడ్స్ గుంటూరు ప్యాక్ రూ. 475/- మాత్రమే ప్రతి అదనపు లైను రూ.100 మాత్రమే ప్రతి 3 ప్రకటనలకు 2 ప్రకటనలు ఉచితం

గుంటూరు 7075167663 7075167541

గమనిక: సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని క్షుణ్ణంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరుతున్నాం. ప్రకటనదారులు చేసే ఎలాంటి క్లెయిమ్ చేసే వాటిలో ఈ వార్తాపత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

కెనరా బ్యాంక్ Canara Bank

ఎ ఆర్ ఎమ్ బ్రాంచ్, సర్కిల్ ఆఫీసు, డి.నెం. 54-15-4బి, క్రింది అంతస్తు, లక్ష్మీ అవెన్యూ, శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీ, రింగ్ రోడ్డు, విజయవాడ ఎపి-520008, ఫోన్: 8331011695, ఇ-మెయిల్: armvij@canarabank.com

స్థిరాస్తుల అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన

[illegible] 27.03.2025 [illegible]

ఇ-వేలం తేది & సమయం: 27.03.2025, మ॥ 12.00 గం.ల నుండి సా॥ 4.00 గం.ల వరకు (అమ్మకం ముగిసేవరకు ప్రతి 5 నిమిషముల వ్యవధితో అపరిమిత పొడిగింపుతో)

ధరావత్తు సమర్పించుటకు ఆఖరి తేది: 27.03.2025, సా॥ గం॥ 4.00 గంటల లోపు

రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును M/s. పిఎస్‌బి అలియన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (baanknet) పోర్టల్ యొక్క ఇ-వ్యాలెట్‌లో నేరుగా గాని లేదా ఆ పోర్టల్‌లో చలానా జనరేట్ చేసుకొని చలాన్‌లోని ఖాతా వివరములకు ధరావత్తును RTGS/NEFT ద్వారా తేది:27.03.2025, సా॥ 4.00 గం.ల లోపుగా పొందుపరచి జమచేయాలి.

క్ర. సం	ఋణగ్రహీత / హామీదారులు & బ్రాంచ్ వివరములు (అన్ని ఖాతాలు ఎ.ఆర్.ఎం బ్రాంచ్ విజయవాడకు బదిలీ చేయబడినవి)	బకాయి మొత్తం	తనఖాలో ఉన్న ఆస్తి వివరములు	రిజర్వు ధర (రూ.లో)	ఇ.ఎం.డి (రిజర్వు ధరలో 10%)
1	చంద్రమౌళీనగర్ బ్రాంచ్, గుంటూరు [illegible]	రూ. 557.85 లక్షలు	గుంటూరు జిల్లా, [illegible] 11.01.2013 [illegible] 0.29 సెంట్ల ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 25.26 లక్షలు	రూ. 2.53 లక్షలు
2	గుంటూరు మెయిన్ బ్రాంచ్ మెస్సర్స్ రాజేష్ ట్రేడర్స్ [illegible]	రూ. 399.79 లక్షలు	ఆస్తి నెం-1: గుంటూరు జిల్లా, [illegible] సేల్ డీడ్ నెం. 10429/2016 [illegible] 322 చదరపు గజాల ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 8.08 లక్షలు	రూ. 81,000/-
			ఆస్తి నెం-2: గుంటూరు జిల్లా, [illegible] 228 చదరపు గజాల ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 5.67 లక్షలు	రూ. 57,000/-
3	చంద్రమౌళీనగర్ బ్రాంచ్, గుంటూరు మెస్సర్స్ రాఘవేంద్ర కాటన్ ట్రేడర్స్ [illegible] శ్రీ [illegible] రాఘవేంద్ర రెడ్డి	రూ. 396.67 లక్షలు	[illegible] 01-11-2013 [illegible] 263.33 చదరపు గజాల ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 5.06 లక్షలు	రూ. 51,000
4	గుంటూరు మెయిన్ బ్రాంచ్ [illegible]	రూ. 508.11 లక్షలు	ఆస్తి నెం.1: గుంటూరు జిల్లా, [illegible] 10430/2015 [illegible] 393 చదరపు గజాలు మరియు [illegible] 220 చదరపు గజాలు రెసిడెన్షియల్ ఖాళీ స్థలం హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 22.00 లక్షలు	రూ. 2.20 లక్షలు
			ఆస్తి నెం.2: గుంటూరు జిల్లా, [illegible] 32/2016 [illegible] 183 చదరపు గజాల రెసిడెన్షియల్ ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 6.60 లక్షలు	రూ. 66,000
5	గుంటూరు మెయిన్ బ్రాంచ్ M/s [illegible]	రూ. 237.40 లక్షలు	గుంటూరు, [illegible] 10180/2006 తేది. 5.12.2006 [illegible] 413 [illegible] రెసిడెన్షియల్ ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 34.78 లక్షలు	రూ. 3.50 లక్షలు

ఆస్తి తనిఖీ తేది & సమయం: 25.03.2025, ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥4.00 గం॥ల వరకు.

అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనలకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్ ఎ.ఆర్.ఎం బ్రాంచ్, విజయవాడ అధీకృత అధికారి గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్: 8331011695

* బ్యాంకుకు తెలిసిన/తెలియని బకాయిలు/టాక్స్‌లు ఏవైనా ఉన్నచో అవి వేలం కొనుగోలుదారే భరించాలి మరియు తుది బిడ్ మొత్తంతోపాటు అవి కూడా చెల్లించవలసి ఉంటుంది. బిడ్డర్లు తమ ఆఫర్‌లను, ఆస్తి రిజర్వు ధర 25 లక్షల వరకు ఉన్నవాటికి రూ. 10,000/- గుణింపులో హెచ్చించవలెను. రిజర్వు ధర 25 లక్షల నుండి 100 లక్షల వరకు ఉన్నవాటికి రూ. 25,000/- గుణింపులో హెచ్చించవలెను మరియు రిజర్వు ధర 100 లక్షల కన్నా ఎక్కువ ఉన్నట్లయితే రూ. 50,000/- గుణింపులో హెచ్చించవలెను. 'ఆన్‌లైన్' వేలం ముగిసేలోపు అత్యధిక బిడ్ (రిజర్వు ధర కన్నా ఎక్కువ) సమర్పించిన బిడ్డర్ విజయవంతమైన బిడ్డర్‌గా ప్రకటించబడతారు.

ఇ-వేలం విధానం, నియమ నిబంధనల కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ పిఎస్‌బి అలియన్స్ (baanknet), వెబ్‌పోర్టల్ https://baanknet.com/eauction-psb హెల్ప్‌డెస్క్: 7046612345/6354910172/8291220220/9892219848 / 8160205051, ఇ-మెయిల్: support.baanknet@psballiance.com

తేది: 10.03.2025, ప్రదేశం: విజయవాడ సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

కెనరా బ్యాంక్ Canara Bank

ఎ ఆర్ ఎమ్ బ్రాంచ్, సర్కిల్ ఆఫీసు, డి.నెం. 54-15-4బి, క్రింది అంతస్తు, లక్ష్మీ అవెన్యూ, శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీ, రింగ్ రోడ్డు, విజయవాడ ఎపి-520008, ఫోన్: 8331011695, ఇ-మెయిల్: armvij@canarabank.com

స్థిరాస్తుల అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన

[illegible] 28.03.2025 [illegible]

ఇ-వేలం తేది & సమయం: 28.03.2025, మ॥ 12.00 గం.ల నుండి సా॥ 4.00 గం.ల వరకు (అమ్మకం ముగిసేవరకు ప్రతి 5 నిమిషముల వ్యవధితో అపరిమిత పొడిగింపుతో)

ధరావత్తు సమర్పించుటకు ఆఖరి తేది: 28.03.2025, సా॥ గం॥ 4.00 గంటల లోపు

రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును M/s. పిఎస్‌బి అలియన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (baanknet) పోర్టల్ యొక్క ఇ-వ్యాలెట్‌లో నేరుగా గాని లేదా ఆ పోర్టల్‌లో చలానా జనరేట్ చేసుకొని చలాన్‌లోని ఖాతా వివరములకు ధరావత్తును RTGS/NEFT ద్వారా తేది: 28.03.2025, సా॥ 4.00 గం.ల లోపుగా పొందుపరచి జమచేయాలి.

క్ర. సం	ఋణగ్రహీత / హామీదారులు & బ్రాంచ్ వివరములు (అన్ని ఖాతాలు ఎ.ఆర్.ఎం బ్రాంచ్ విజయవాడకు బదిలీ చేయబడినవి)	బకాయి మొత్తం	తనఖాలో ఉన్న ఆస్తి వివరములు	రిజర్వు ధర (రూ.లో)	ఇ.ఎం.డి (రిజర్వు ధరలో 10%)
1	గుంటూరు మెయిన్ బ్రాంచ్ మెస్సర్స్ అఖిల కాటన్ ట్రేడర్స్ [illegible]	రూ. 820.31 లక్షలు	ఆంధ్రప్రదేశ్, గుంటూరు జిల్లా, [illegible] 1.60 సెంట్ల ఖాళీ స్థలం (డాక్యుమెంట్స్ ప్రకారం) [illegible]	రూ. 81.00 లక్షలు	రూ. 8.10 లక్షలు
2	గుంటూరు మెయిన్ బ్రాంచ్ మెస్సర్స్ లక్ష్మీ [illegible]	రూ. 473.28 లక్షలు	ఆస్తి నం-1: గుంటూరు జిల్లా, [illegible] 320 చదరపు గజాలు విస్తీర్ణం కలిగిన [illegible] హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 8.50 లక్షలు	రూ. 0.85 లక్షలు
			ఆస్తి నెం-2: గుంటూరు జిల్లా, [illegible] 220 చదరపు గజాలు విస్తీర్ణం కలిగిన [illegible] నెం. 24. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 6.00 లక్షలు	రూ.0.60 లక్షలు
			ఆస్తి నెం-3: గుంటూరు జిల్లా, [illegible] 220 చదరపు గజాలు విస్తీర్ణం కలిగిన [illegible] నం. 32. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 6.00 లక్షలు	రూ.0.60 లక్షలు
3	గుంటూరు మెయిన్ బ్రాంచ్ [illegible]	రూ. 467.53 లక్షలు	ఆస్తి నెం.1: గుంటూరు జిల్లా, [illegible] 07.03.2011 [illegible] మొత్తం 875.25 చదరపు గజాలు (బిట్ 1: 434 చ.గ - బిట్ 2: 441.25 చ.గ) [illegible] హద్దులు డీడ్ ప్రకారం	రూ. 48.42 లక్షలు	రూ. 4.90 లక్షలు
			ఆస్తి నెం.2: గుంటూరు జిల్లా, [illegible] 2046 చదరపు గజాల విస్తీర్ణం భూమి [illegible] 1668 చ.గ [illegible] హద్దులు డీడ్ ప్రకారం	రూ. 74.87 లక్షలు	రూ. 7.50 లక్షలు
4	గుంటూరు మెయిన్ బ్రాంచ్ మెస్సర్స్ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర జనరల్ ట్రేడర్స్ [illegible]	రూ. 164.99 లక్షలు	గుంటూరు జిల్లా, [illegible] 145 చదరపు గజాల స్థలంలో [illegible] జీ+1 [illegible] హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 33.41 లక్షలు	రూ. 3.34 లక్షలు

ఆస్తి తనిఖీ తేది & సమయం: 25.03.2025, ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥4.00 గం॥ల వరకు.

అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనలకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్ ఎ.ఆర్.ఎం బ్రాంచ్, విజయవాడ అధీకృత అధికారి గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్: 8331011695

* బ్యాంకుకు తెలిసిన/తెలియని బకాయిలు/టాక్స్‌లు ఏవైనా ఉన్నచో అవి వేలం కొనుగోలుదారే భరించాలి మరియు తుది బిడ్ మొత్తంతోపాటు అవి కూడా చెల్లించవలసి ఉంటుంది. బిడ్డర్లు తమ ఆఫర్‌లను, ఆస్తి రిజర్వు ధర 25 లక్షల వరకు ఉన్నవాటికి రూ. 10,000/- గుణింపులో హెచ్చించవలెను. రిజర్వు ధర 25 లక్షల నుండి 100 లక్షల వరకు ఉన్నవాటికి రూ. 25,000/- గుణింపులో హెచ్చించవలెను మరియు రిజర్వు ధర 100 లక్షల కన్నా ఎక్కువ ఉన్నట్లయితే రూ. 50,000/- గుణింపులో హెచ్చించవలెను. 'ఆన్‌లైన్' వేలం ముగిసేలోపు అత్యధిక బిడ్ (రిజర్వు ధర కన్నా ఎక్కువ) సమర్పించిన బిడ్డర్ విజయవంతమైన బిడ్డర్‌గా ప్రకటించబడతారు.

ఇ-వేలం విధానం, నియమ నిబంధనల కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ పిఎస్‌బి అలియన్స్ (baanknet), వెబ్‌పోర్టల్ https://baanknet.com/eauction-psb హెల్ప్‌డెస్క్: 7046612345/6354910172/8291220220/9892219848 / 8160205051, ఇ-మెయిల్: support.baanknet@psballiance.com

తేది: 10.03.2025, ప్రదేశం: విజయవాడ సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్